విజయవాడలో అతిసార విజృంభణ

- పది రోజుల్లో నలుగురు మృతి
- వందమందికిపైగా బాధితులు
- వైద్య శిబిరాల ఏర్పాటు
- బాధిత కుటుంబాలను సిపిఎం నేతల పరామర్శ

మొగల్రాజపురం ప్రాంతంలో నిరసన తెలుపుతున్న సిపిఎం నేతలు బాబూరావు, కృష్ణ, మురహరి, క్రాంతి తదితరులు

ప్రజాశక్తి– విజయవాడ

విజయవాడలోని మొగల్రాజపురంలో అతిసార విజృంభించి గత పది రోజుల్లో నలుగురు మరణించారు. వంద మందికిపైగా ఈ వ్యాధి బారినపడ్డారు. వారిలో 50 మందికిపైగా పలు ప్రయివేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కలుషిత నీటి వల్లే అతిసార ప్రబలిందని చెప్తున్నారు. విజయవాడ మొగల్రాజపురంలో గత పది రోజులుగా పలువురు వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారు. వారిలో ఆరు రోజుల క్రితం శిఖా ఇందిరా (42), మూడు రోజుల క్రితం కాకార్లమూడి ఇందిరా (55), వల్లూరి దుర్గారావు (46), మంగళవారం ఇడుపుల కల్యాణ్ (26) మరణించారు. సిపిఎం మొగల్రాజపురం కార్యాలయంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని, విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో 30 పడకలతో ప్రత్యేక వార్డును అధికారులు ఏర్పాటు చేశారు. ఏడుగురు వైద్యులతోపాటు 30 మంది సిబ్బంది వైద్య సేవలందిస్తున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ (విఎంసి) కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎన్‌టిఆర్ జిల్లా డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఎం.సుహాసిని పర్యవేక్షణలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచే చర్యలు చేపట్టారు.

సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో బాధితులు

రూ.25 లక్షలు పరిహారం ఇవ్వాలి : సిపిఎం

అతిసారతో మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, బాధితులకు సాయం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని కోరారు. అతిసార బాధితులను బుధవారం సిపిఎం నేతలు పరామర్శించారు. విఎంసి, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ బాధితుల వైద్య ఖర్చుల కోసం ఒక్కొక్కరికీ రూ.25 వేల చొప్పున ప్రభుత్వం సాయం చేయాలని డిమాండ్ చేశారు.

రైతులందరికీ నష్టపరిహారం చెల్లిస్తాం

- ఒఎన్‌జిసి అధికారులు

ప్రజాశక్తి – నరసాపురం

ఒఎన్‌జిసి పైపులైన్ వెళ్తున్న భూముల్లో రైతులందరికీ నష్టపరిహారం అందిస్తామని, రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఒఎన్‌జిసి అధికారి ఎం.క్రాంతిప్రసాద్ అన్నారు. ఒఎన్‌జిసి పైపులైన్ పనులను పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం సీతారామపురం సౌత్‌లోని కూనపురెడ్డివారి మెరక గ్రామస్తులు మంగళవారం అడ్డుకున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఒఎన్‌జిసి కెజి ప్రాజెక్టు నుంచి ప్రత్యేక అధికారులు బుధవారం సీతారాంపురం వచ్చారు. గ్రామ సర్పంచ్ దొండపాటి వెంకట్, మాజీ సర్పంచ్ అడబాల అయ్యప్ప నాయుడు, విఆర్‌ఒ కడలి నాగేంద్రతో కలిసి ఒఎన్‌జిసి అధికారులు రైతులతో మాట్లాడారు. తమ భూములకు నష్ట పరిహారం ఇవ్వకుండా పనులు చేపడితే ఎలా? అని రైతులు ప్రశ్నించారు. రైతులందరికీ న్యాయం చేసిన తర్వాతే పనులు చేపట్టాలని విన్నవించారు. క్రాంతి ప్రసాద్ మాట్లాడుతూ.. రైతుల వివరాలు తీసుకున్నామని, త్వరలో నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు.

నేడు తిరుమలకు అమిత్‌షా

ప్రజాశక్తి – తిరుమల

శ్రీవారి దర్శనార్థం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తిరుమలకు రానున్నారు. తమిళనాడు రాష్ట్రం తిరుచిరాపల్లి నుంచి ప్రత్యేక విమానంలో గురువారం సాయంత్రం రేణిగుంటకు చేరుకుంటారు. వకుళమాత అతిథిగృహంలో బస చేస్తారు. శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించుకుంటారు.

భూ దోపిడీలపై సమగ్ర విచారణ

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం డిమాండ్

ప్రజాశక్తి – విశాఖపట్నం

విశాఖ, భోగాపురం చుట్టుపక్కల 800 ఎకరాల అసైన్డ్ భూములను పేద రైతుల నుంచి అక్రమంగా రాయించుకున్నట్లు పత్రికల్లో వస్తున్న కథనాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. విశాఖను రాజధానిగా చేస్తామన్న ప్రభుత్వ ప్రకటనతో అక్రమార్కుల భూదందాలకు అడ్డూఅదుపు లేకుండా పోతుందని పేర్కొన్నారు. అధికార అండతో వేల కోట్ల రూపాయల విలువైన భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, విశాఖపట్నం అభివృద్ధి అంటే ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడమేనా? అని ప్రశ్నించారు. విశాఖపట్నంలో రుషికొండ, దబ్బంద, కుసులవాడ ప్రాంతాల్లో ఉన్న వందల ఎకరాల భూములు కబ్జాకు గురయ్యాయని వివరించారు. రోజు పత్రికల్లో, మీడియాల్లో అనేక కథనాలు వస్తున్నాయని, ప్రభుత్వ, పేదల భూములను కాపాడాల్సిన ప్రభుత్వ పెద్దలే భూ కబ్జాదారులకు సహకరించారని తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపైనే భూ కుంభకోణాల ఆరోపణలు వస్తే వాటిపై విచారణ జరపాల్సిన విశాఖ జిల్లా కలెక్టర్ అలాంటివి జరగలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై నాడు చంద్రబాబు నేడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాలు సిట్‌లను వేసి చేతులు దులుపుకున్నాయని విమర్శించారు. తమ అనుయాయులను రక్షించుకునేందుకే సిట్ నివేదికలను బహిర్గతం చేయలేదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమౌతోందన్నారు.

కడప నుంచి ఎవరో వచ్చి శ్రీకాకుళం జిల్లా, చుట్టుపక్కల ప్రాంతాల్లో భూదందాలకు పాల్పడుతున్నారని వైసిపి నేత, మంత్రి ధర్మాన ప్రసాదరావు గతంలో చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం జరుగుతున్న భూ వ్యవహారాలపై అనేక అనుమానులు వ్యక్తం అవుతున్నాయని పేర్కొన్నారు. గతంలో ల్యాండ్ పూలింగ్ పేరుతో పేదల సాగులో ఉన్న అసైన్డ్ భూములను లాక్కొని మోసం చేశారని తెలిపారు. అర్బన్ ఎగ్లామిరేషన్ పేరుతో ఏళ్లతరబడి విశాఖ నగరం చుట్టూ ఉన్న మండలాల్లో పేదల సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వలేదని, అలాంటిది పేదల సాగులో ఉన్న భూములను దర్జాగా అక్రమాలకు పాల్పడుతున్న ల్యాండ్ మాఫీయాపై ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ భూ వ్యవహారాలపై సమగ్ర విచారణ చేయించాలని, అక్రమార్కులను శిక్షించి, ప్రభుత్వ, ప్రజల భూములు కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

నేడు సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

- జయప్రదానికి రాష్ట్ర కమిటీ పిలుపు

ప్రజాశక్తి – తిరుపతి సిటి

సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు కోరారు. రాష్ట్రంలోని సిఐటియు కార్యాలయాల వద్ద పతాకావిష్కరణ జరపాలని గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 1970 మే 30న కలకత్తాలో ఆవిర్భవించింది. భారతదేశంలో వర్గ రాజకీయ సిద్ధాంతాన్ని కాపాడడంలో ఒక చారిత్రాత్మకంగా సిఐటియు ఏర్పడిందని, ఆనాటి నుంచి వర్గ పోరాట సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. దేశంలో సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలను ఎదుర్కోవడంలో సిఐటియు అగ్రభాగాన ఉందన్నారు. ప్రభుత్వరంగ పరిరక్షణ, ప్రయివేటీకరణ వ్యతిరేక ఉద్యమాలను నిర్వహిస్తోందని పేర్కొన్నారు.

తప్పుల తడకగా మున్సిపల్ టీచర్ల సీనియారిటీ జాబితా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారులు విడుదల చేసిన మున్సిపల్ ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా తప్పుల తడకగా ఉందని, మున్సిపల్ ఉపాధ్యాయులపై విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించే విధంగా మున్సిపల్ ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా వుందని ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డిఆర్ గోపాల్ రెడ్డి, వి.సురేష్ కుమార్ లు అన్నారు. ఆదోని, నంద్యాల పురపాలక సంఘం పరిధిలోని మున్సిపల్ ఉపాధ్యాయులకు సంబంధించి దాదాపు వందమంది ఉపాధ్యాయుల వివరాలు తప్పుగా వున్నాయి. అపాయింట్‌మెంట్ తేదీలు తప్పుగా వుండటం, పాఠశాల సహాయకులుగా పదోన్నతులు పొందిన వారి పేర్లు ఇప్పటికీ జాబితాలో అలాగే వుంచడం, అసలు కొందరు ఉపాధ్యాయుల పేర్లు లేకపోవడం, ఉపాధ్యాయుల కేటగిరీ, విద్యార్హతలు, పనిచేస్తున్న పాఠశాల పేరు తప్పుగా వుండటం, మున్సిపల్ యాజమాన్యం లోకి వచ్చిన ఎయిడెడ్ ఉపాధ్యాయుల సీనియారిటీ ఇలా అనేక లోపాలు వుండటం ఆశ్చర్యంగా ఉందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఆయా మండల విద్యాశాఖ అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని, గతంలో మున్సిపల్ ఉపాధ్యాయులు అందరూ తమ సర్విస్ రిజిస్టర్ తీసుకొని జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి వచ్చారు. ఇప్పుడు కూడా తమ అభ్యంతరాలను వ్యక్తం చేయడానికి మున్సిపల్ ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ కార్యాలయం రావాలంటూ అసౌకర్యానికి గురిచేస్తున్నారని మున్సిపల్ ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. రిటైరైన వారి పేర్లు , మరణించిన వారి పేర్లతో జాబితా విడుదల చేశారు. యాజమాన్యం మార్పిడి సమయంలో పురపాలక ప్రాంతీయ సంచాలకులు ఇచ్చిన సమాచారాన్ని మాదిరిగా వుంచుకొని మున్సిపల్ ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలను తయారు చేయాలని డిమాండ్ చేశారు.

90శాతం సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

ప్రజాశక్తి-పత్తికొండ

రాష్ట్ర ప్రభుత్వం 90శాతం సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు రైతులకు పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పత్తికొండ ఈశ్వర్ రెడ్డి భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్ అధ్యక్షతన రైతు సంఘం నాయకులు కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రైతు జిల్లా ఉపాధ్యక్షులు రంగారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు సూచనలు మెలుకువలు తెలుసుకోవాలని అన్నారు. పొలంలో పంట వేసేటప్పుడు నాణ్యమైన విత్తనాలు విత్తుకోవాలని అన్నారు. నకిలీ పత్తి విత్తనాలు పిచికారి మందులపై ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండి మోసపోకుండా ఉండాలని తెలిపారు. రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు వాణి పుస్తకాలను, సభ్యత్వం కలిగి ఉండాలని అన్నారు. ఫర్టిలైజర్ షాప్ యాజమాన్యాలు మోసాలకు పాల్పడితే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని రైతులకు తెలిపారు. ఈ సమావేశంలో మల్లికార్జున రంజాన్ రంగన్న బాలరాజు రాముడు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ సీట్ల భర్తీకి కౌన్సిలింగ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ సాంఘిక గురుకుల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఇంటర్మీడియట్ కోర్సుల సీట్ల భర్తీకి గురు, శుక్రవారాల్లో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కోఆర్డినేటర్ శ్రీదేవి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం చిన్నటేకూరు గురుకుల విద్యాలయంలో బాలురకు శుక్రవారం దిన్నెదేవరపాడులో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకుని ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు కౌన్సిలింగుకు హాజరు కావాలన్నారు.

సత్య ఏజెన్సీస్ 21 షోరూంను ప్రారంభిస్తున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

సత్యఏజెన్సీస్ 21వ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలో ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఎదురుగా సత్య ఏజెన్సీస్ వారి 21వ షోరూంను భవన యజమాన్ని, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అయన తో పాటు సత్య ఏజెన్సీ ఎండి జాన్‌సన్ , ఎపిహెడ్ సెంథిల్, ప్రముఖ బ్రాండ్ కంపెనీ వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మేనేజర్ తులసి మాట్లాడుతూ ప్రతి రూ.20,000 పై కొనుగోలు పై ఒక బంగారు నాణ్యం ఉచితంగా పొందవచ్చని తెలిపారు. తమ దగ్గర అన్ని బ్రాండ్ల సంబంధించిన ఎసిలు ,ఫ్రిజ్‌లు, వాషింగ్ మిషన్లు ,సెల్ ఫోన్ల, కిచెన్ వేర్. మంచి ఆఫర్లతో లభిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని కర్నూలు నగర ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు.

నిడో హెమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)(నిడో),
రిజిస్టర్డు ఆఫీసు: టవర్ 3, 5వ అంతస్తు, వింగ్-బి, కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ,
కిరోల్ రోడ్, కుర్ల (డబ్ల్యు), ముంబయి-400070, రీజినల్ ఆఫీసు చిరునామా: నం. 7-1-24/ఆర్‌టి/04వ అంతస్తు,
రొజోనా టవర్స్- బ్లాక్-బి, గ్రీన్ లాండ్స్ సిగ్నల్, బేగంపేట్, హైదరాబాద్-500016.

ది సార్ఫాసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, నిడో నుండి వారు పొందిన రుణ సదుపాయాల యొక్క అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో దిగువ రుణగ్రహీతలు డిఫాల్టిచెందారు మరియు సదరు రుణ ఖాతాలు నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడినవి. వారికి వారి చివరి సారిగా తెలిసిన చిరునామాకు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఫార్సీ యాక్ట్) యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి డిమాండ్ నోటీసు జారీచేయబడినది. దీనికి అదనంగా సదరు డిమాండ్ నోటీసును ఈ బహిరంగ ప్రకటన ద్వారా కూడా వారికి తెలియజేయబడుచున్నది. రుణగ్రహీతల, సెక్యూరిటీస్, బకాయి మొత్తాలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు వారి క్లెయించేయాల్సిన మొత్తాల వివరాలు ఇందు దిగువ ఇవ్వబడినవి:

6. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు పేరు& చిరునామా మరియు రుణ మొత్తాలు:
షేక్ అబ్బు బకర్ (రుణగ్రహీత) షేక్ పర్వీన్ (సహ-రుణగ్రహీత)
ఇ.నం. 69/706, జి-12-ఎ, చిలకల వీధి, 4వ లైన్, వాటర్ ట్యాంక్ దగ్గర, కర్నూలు-518002.
ఎల్‌ఎఎన్ నం.: ఎల్‌కెయుఆర్‌ఎన్‌టిహెచ్0000098736 రుణ ఒప్పంద తేది: 02.08.2024.
రుణ మొత్తాలు: రూ.18,30,000/- (రూపాయలు పద్దెనిమిది లక్షల ముప్పై వేలు మాత్రమే) ఎన్‌పిఎ తేది: 05.04.2024
డిమాండ్ నోటీసు తేది: 15.04.2024 బకాయి మొత్తాలు: రూ.19,20,692.54 పై.లు (రూపాయలు పందొమ్మిది లక్షల ఇరువై వేల ఆరు వందల తొంబై రెండు మరియు యాభై నాలుగు పైసలు మాత్రమే) మరియు డిమాండ్ నోటీసు తేది: 15.04.2024 తేదీ నుండి తదుపరి వడ్డీ.

ఆస్తి యొక్క షెడ్యూలు: జొహరాపురం, కర్నూలు-518002 వద్దగల సర్వే నం.28, సబ్-డివిజన్ 28/2, వార్డు నం.69 వద్ద 62.22చ.గ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.9గల ఆస్తి మొత్తం సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.8, దక్షిణం: ప్లాట్ నం.10, తూర్పు: 17అ.ల రోడ్డు, పడమర: ప్లాట్ నం.16.

ఈ నోటీసు యొక్క 60 రోజుల్లోగా ఇందు పై పేర్కొన్న బకాయి మొత్తాలను పూర్తిగా చెల్లించవలసిందిగా ఇందుమూలంగా పై రుణగ్రహీతలను కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, క్రింది సంతకందారు పై పేర్కొన్న సెక్యూరిటీస్‌ను స్వాధీనంచేసుకొనుటకు సార్ఫాసీ యాక్ట్ క్రింద చర్యలను తీసుకొందురు. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం దయచేసి గమనించండి: మా ముందస్తు అనుమతి లేకుండా మీరు అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా పై పేర్కొన్న సెక్యూరిటీస్‌ను బదిలీచేయుట నుండి నిషేదింపబడినారని దయచేసి గమనించగలరు.

ప్రదేశం: ఆం.ప్ర.
తేది: 30.05.2024
సం/- అధీకృత అధికారి,
నిడో హెమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
(గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుగలది)

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై,-600 015, తమిళనాడు, ఇండియా
బ్రాంచ్ ఆఫీసు: 51/12-12-ఇ3, తిలక్‌నగర్, రెవెన్యూ కాలనీ, వార్డు నెం.51. విద్యుత్ భవన్ ఎదురుగా,
ఆంధ్రాబ్యాంక్ పైన, కర్నూలు-518002
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)కు నియమాలను చూడండి) ఇ-వేలం మరియు అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం-4ఎ) (రూల్ 8(6))

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) దీని కార్పొరేట్ ఆఫీసు:167-169, 2వ అంతస్తు, లిటిల్‌మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015 మరియు బ్రాంచి ఆఫీసు: హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్‌నగర్, రెవెన్యూ కాలనీ, విద్యుత్ భవన్ ఎదురుగా, యూనియన్ బ్యాంక్‌పైన, కర్నూలు టౌన్ మరియు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518002 వద్ద కలిగియుండి ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం" పిలువబడును) క్రింద తాకట్టుపెట్టబడిన స్థిరాస్తి అమ్మకం. ఏదైతే, హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధీకృత అధికారిగా బకాయి రూ.27,06,137/- మొత్తాలను రాబట్టుట కొరకు "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే" ప్రాతిపదికన వాటిని విక్రయించు అధికారాలతో దిగువ రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నెం.లలో చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి సెక్షన్ 13(4) క్రింద దిగువ ఆస్తిని స్వాధీనంచేసుకున్నారు. అమ్మకం అనునది దిగువ సంతకందారు వెబ్‌సైట్: https://bankauctions.in/ వద్ద కల్పించిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా చేపట్టబడును.

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు /హామీదారులు/లాన్ నెం.	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	బాకీపడిన మొత్తం	స్వాధీనతా తేది	రిజర్వు ధర	ఆస్తి తనిఖీచేయు తేది
1) శ్రీ.పింజారి మహబూబ్ బాషా, ...రుణగ్రహీత 2) శ్రీ డి.షామీన్ భర్త పి.మహబూబ్ బాషా, సహ-రుణగ్రహీత నివాసం: ఇ.నెం.46-86-82, బుధవారపేట, బి.క్యాంప్, కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518002 రుణ ఖాతా నెం: AP/KUR/NDKT/A000000007	23-01-2023 Rs. 22,81,736/-	బాకీపడిన మొత్తం 25.05.2024 నాటికి Rs. 27,06,137/-	స్వాధీనతా 20-04-2024	Rs. 34,66,280/-	24-06-2024 1100గం.లు-1400గం.లు ధరావత్తుకు చివరి తేది: 0 జూలై, 2024న సా.500గం.లు
			బిడ్ పెంపుదల మొత్తాలు రూ.10,000/-	ధరావత్తు (ఈఎండి): Rs. 3,46,628 /-	ఇ-వేలం తేది/సమయం: 2 జూలై, 2024న 11గం.ల నుండి 1300గం.లు

స్థిరాస్తి/ సెక్యూర్డు అసెట్ వివరణ: వార్డు నెం.78, న్యూ విఠల్ నగర్, కల్లూరు గ్రామం& మండలం, ప్రస్తుతం కర్నూలు మున్సిపాలిటీ, కర్నూలు జిల్లా, కార్పొరేషన్ కర్నూలు, కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ మరియు ఆర్.ఓలోని సర్వే నెం.767/3, పైకి ఎస్.ఎస్.నెం.767/3బిలోని 159.732 చ.గ.ల విస్తీర్ణంతో ప్లాట్ నెం.2లోని ఇ.నెం.78/3-11-ఏ-132 వద్దగల ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: షెడ్యూలు: తూర్పు: 20అ.ల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.3, పడమర: పి.మిన్నాల & ఇతరుల స్థలం,ఉత్తరం: ప్లాట్ నెం.1

చెల్లింపు విధానం: చెల్లింపులన్నింటిని హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున విజయవాడ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టు ద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్‌ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, భాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) భాతాదారు పేరు: హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) భాతా నెంబరు HHFLTDAPHDBLBNGA103 డి)IFSC Code: HDFC0004989.

ఆన్‌లైన్ ఇ-వేలం యొక్క నియమాలు& నిబంధనలు: 1) ఆస్తి అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలాగే ప్రాతిపదికన" విక్రయించబడుతుంది. అట్టి అమ్మకం ఏలాంటి వ్యూరంలేదు& ఇండెమినిటీస్‌లుకుండా నిర్వహించబడుతుంది. 2)ఆస్తి/అసెట్స్ వివరాలు (అనగా., విస్తీర్ణం& కొలతలు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంత వరకు ఇ-వేలం అమ్మకం ప్రకటనలో సూచించబడినవి మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ ఏవేని లోపాలు, తప్పులుకు జవాబుదారు కారు. వాస్తవ విస్తీర్ణం& కొలతలు మారవచ్చును. 3) ఇ-వేలం అమ్మకం ప్రకటన అనునది సర్వజనులు వారి బిడ్స్‌ను దాఖలుచేయుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్‌చేత జారీచేయబడినది మరియు దానికి సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని కమిట్‌మెంట్ లేదా ఏదేని బాధ్యత తీసుకోరు. ఆసక్తిగల బిడ్డరుదారులకు సలహా ఇవ్వడమేమనగా, బిడ్స్ దాఖలుచేయుటకు ముందుగానే ఆస్తికి సంబంధించిన టైటిల్ డీడ్స్ కాపీలు మరియు ఆస్తి పై విచారణలు/ ఏవేని డిలిగెన్స్‌ను స్వంతంగా విచారణ జరుపుకొని సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బిడ్స్ దాఖలుచేయవలెను. 4) వేలం/బిడ్డింగ్ కేవలం "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ విధానం" ద్వారా వెబ్‌సైట్ https://bankauctions.in ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్. 4 క్లోజర్, ఎవరైతే ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా వేలం యొక్క అన్ని ఏర్పాట్లును నిర్వహిస్తున్నారో వారు వేలం నిర్వహించుదుతుంది. 5) బిడ్డరుదారులు వారు ఉన్న చోటు నుండే బిడ్డింగ్ కొరకు ఇ-వేలంలో పాల్గొనువచ్చును. ఇంటర్నెట్ సదుపాయంను తమంతటతామూగానే బిడ్డరుదారు సమకూర్చుకోవలెను. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, స్వంత సిస్టమ్ క్రాష్,పవర్ ఫెయిలూర్ మొ॥వాటిపట్ల సెక్యూర్డ్ క్రెడిటర్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యులు కారు. 6) వివరాలు, సహకారం, విధానం మరియు ఇ-వేలం పై ఆన్‌లైన్ బిడ్డింగ్ కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు, సర్వీస్ ప్రొవైడర్, మెసర్స్ 4 క్లోజ్, 605ఎ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038 (సంప్రదించాల్సిన వ్యక్తి: శ్రీ. జయ ప్రకాష్ రెడ్డి, ఫోన్ నెం.8142000064, ఇమెయిల్: prakash@bankauctions.in, ఇమెయిల్: info@bankauctions.in ను సంప్రదించవచ్చును. ఇ-వేలం అమ్మకంలో పాల్గొనుట కొరకు ఆసక్తిగల బిడ్డరుదారులు వారి పేర్లను తప్పనిసరిగా https://bankauctions.in వద్ద నమోదుచేసుకోవలసిందిగా కోరబడుచున్నది అదే విధంగా ముందుగానే వారి యూజర్ ఐడి& పాస్‌వర్డ్‌ను పొందవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది. ఆసక్తిగల బిడ్డరుదారులు సర్వీస్ ప్రొవైడర్ నుండి స్వీకరించిన వెంటనే పాస్‌వర్డ్‌ను మార్చుకోవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది. 7) ఇ-వేలంలో పాల్గొనుట కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు తిరిగి ఇవ్వబడు ధరావత్తు (ఇఎండి) రిజర్వు ధరలో 10%గా (పై పేర్కొన్నట్లుగా)ను ఆసక్తిగల బిడ్డరుదారులు 01-07-2024న లేదా ముందుగా "హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున